చాణక్యశతకము.

ఇది

కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిచే

రచింపఁబడి

మానవసేవపత్త్రికయందు

ప్రకటింపఁబడియె

రాజమహేంద్రవరము.

శ్రీః ద్యానిలయముద్రాక్షరాలయమందు

ముద్రితము

1913

0—2—0

మానవసేవా గ్రంథమాల.

రాజమహేంద్రవరము.

1. కబీరు — చరిత్ర వచనముగను, ఉపదేశములు పద్యములుగ నుండును. అత్తిలి సూర్యనారాయణ గారిచే రచియింపఁబడినది. 0-2-0
2 బంగాళా మంప — నిడదవోలు వేంకటరావు గారి విరచితము. 0-2-0
3 అగ్గిపెట్టెల యంత్రశాల — కందుల శ్రీమన్నారాయణగారి విరచితము. 0-4-0
4. లోకపావనశతకము — ఇందలి పద్యములు భక్తిరసము నొలికించుచుండును. అదిపూడి సోమనాథరావు గారిచే రచియింపఁబడినది. 0-2 0
5. కోటిలింగశతకము — ఇందలి పద్యములు నీతిని, దేశభక్తిని పురికొల్పును. సత్యవోలు అప్పారావు గారిచే రచియింపఁబడినది. 0-3-0
6. స్త్రీలయెడ మనము గావించు పంచమహాపాతకములు — నాళము కృష్ణారావు గారిచే రచియింపఁబడినది. 0-1-0
7. వీరమతి — వీరరసప్రధానమైన నాటకము. ఇందు దేశాభిమానము, స్వార్థత్యాగము, పాతివ్రత్యము, స్త్రీసాహసము ప్రదర్శింపఁబడును. మంగిపూడి వేంకటశర్మ గారిచే రచియింపఁబడినది. 0 10-0
8 భారతీయసందేశము — స్వదేశాభిమానమును, విదేశయాత్రవలన గలుగు ప్రయోజనములను దెల్లడించు నొక భాణము. 0-1-6
9. భక్తితరంగిణి — ఇందు భగవద్భక్తి, దేశభక్తి, మానవసేవ యున్నగువాని గూర్చిన పద్యములు గలవు. 0-2-0
10. దేవేంద్రనాథ చరిత్రము — అత్తిలి సూర్యనారాయణ గారి విరచితము. 0-2-0
11. అనాథాభ్యుదయము — వితంతువుల దురవస్థలను, వారివలన దేశమునకుఁ గలుగు మహోపకారములను దెల్పు భాణము. 0-2-0
12. క్రొవ్వొత్తులు చేయువిధము — 0-1-6
13. బాబా గురునానకు చరిత్రము — ఇ. సుబ్బకృష్ణయ్య గారి విరచితము. 0-1-
14. ఆనందశతకము — ఇందలి ప్రతిపద్యము భక్తిరసాస్పదమై యుండును. 0 2
15. ఉత్తమవివాహము — వివాహభేదములు, ధర్మములు, విధులు దెల్పును. 0-1-

To

M. R. Ry.

Sri Raja Vasireddi Sri Chandra Mouleeswara Prasad Bahadur, Mannai Sultan, Sir Desamukh, Munnaivar, Sircar, Murtujannagar, Zamindar, Chintalapativantu,
Muktyala. KRISTNA DT.

This Work

IS

MOST RESPECTFULLY DEDICATED

BY

The Author.

అంకితము

శ్రీమద్భూమిధరాధినాథశేఖరయాశ్లిష్టార్ధభాగో మహా
భాగో భావహితః కుమారసహితో గంగోత్తమాంగోజ్జ్వలః
శ్రీరాజద్వారవాసిరెడ్డికులజం శ్రీచంద్రమౌళీశ్వరం
పాయా త్పండితపక్షపాతి మిలాపాలాంచితప్రాభవం.

సీ॥ ఏరాజు దశదిశా ♦ హారియశశ్చంద్రి
కలు కువలయకాంతి ♦ కలఁగ హెచ్చు
నేఁజనుభూరిస ♦ మిద్ధచరిత్రాప మ
య్యాహితతతిముంబెల్ల ♦ నడఁచిపుచ్చు
నేఘనుననుపమార ♦ హితదానధారలు
సర్వభూతాపంబు ♦ సమయఁ జేయు
నేసవ్యవిభుఁడయ ♦ హీనభోగవిభూతి
విబుధలోకంబును ♦ వెలయఁ జేయు

తే. అతఁడు ముక్తీశ్వరపురవ ♦ రాధినేత
ప్రథితమతి చంద్రమౌళీశ్వ ♦ రప్రసాద
భూపిభుఁడు పొల్చుఁ గావుత ♦ భూతలమున
నాయురారోగ్యపుత్త్రపౌ ♦ త్త్రాభివృద్ధి.

అట్టి శ్రీ శ్రీ వాసిరెడ్డివంశాంభోధిరాకాసుధాకరులకు, ముక్త్యాల సింహాసనాధీశ్వరులకు, శ్రీ శ్రీ చంద్రమౌళీశ్వరప్రసాద్ బహాదర్, మన్నె సుల్తాన్, చింతలపాటివంశజమీందార్, సర్దేశముఖ్, మన్నెవార్, సర్కార్, ముర్తుజానగర్ వగైరా దొరవారికి, అభ్యుదయపరంపరాభివృద్ధిగ నీచాణక్యశతక రాజ మతిగౌరవంబున నంకితము గావింపఁబడి సఫలీకరింపఁబడియె.

శ్రీ॥ కృష్ణమూర్తిశాస్త్రి.

చాణక్యశతకము

తే. సకలనయశాస్త్రములయందు * సంగ్రహించి
రాజనీతులఁ దెలుపుశా*స్త్రంబు పూర్వ
జనుల కుపయోగకరముగ*సరఁగఁ జేసె
నాఁడు మున్ను చాణక్య*నీతిక మనఁగ. 1

తే. వెలఁగ మున్ను చాణక్యుఁడు * చెప్పినట్టి
చెప్పినను మూలసూత్రము * లొప్పమీర
దానిఁ దెలిసి నయంబుమా*త్రమును జేసి
మూర్ఖుఁ డయినను బండితు*ముఖ్యుఁ డగును. 2

తే. అనఘ పాండిత్యమును సను*ధార్మికత్వ
మెప్పటను దుర్లభము లనఁగ * నొప్పు నన్న
రాజు తన దేశమునఁ బూజ్యుఁ * డగుచునుండ
సంతతము బండితుఁడు ప్రపూజ్యుఁ * డై వెలర్చు. 3

తే. బుధజనులయందు సుగుణముల్, * మూర్ఖులందు
దుర్గుణంబులు మిక్కిలి * తోఁచుఁ గాన
వేగు రున్నను మూర్ఖులు, * విజ్ఞుఁ డొకఁడె
మెచ్చుకొనఁబడు నది విద్య*మేలుగు గాదె! 4

క. తల్లివలెఁ బరదారలఁ
బెళ్ళవలెఁ బరధనంబు * పృథివిస్థలిలో
నెల్లజనుల నాత్మవలెఁ
దెల్లంబుగఁ జూచువాఁడె * ధీమంతుఁ డగున్. 5

ఆ. కులము మంచి దైనఁ * గుణహీనుఁ డగునేని
ఫల మ దేమి? నీచ*కులజుఁ డైనఁ
దెలిసినట్టివాఁడు * దేవవర్యుల కైనఁ
బూజనీయుఁ డగుచుఁ * బొలుపుమీఱు. 6

ఆ. కోడెకాఁడు నైన * గోవాఁడు నైనను
వాసిఁ గన్నయింటి*వాఁడు నైనఁ
జదువు రానివాఁడు * సవ లేనిమోదుగు
పూవువోలె వసుధఁ * బొసఁగఁ డెపుడు. 7

క. తారలకుఁ దొడవు చంద్రుఁడు,
నారులకున్ దొడవు ప్రాణ*నాథుఁడు దలఁపన్
ధారుణికిఁ దొడవు నృపుఁ డె
వ్వారికినిం దొడవు విద్య * పరికింపంగన్. 8

క. ఇల బాలునిఁ జదివింపని
తలిదండ్రులు శత్రు లనుట * తథ్యంబు సభా
స్థలులన్ వాఁ డెసఁగం డం
చలనమునన్ గొక్కెరాయి*చందం బడరన్. 9

తే. నూరుగుర మూర్ఖులం గని * నొగులుకంటెఁ
దనయు నొక్కని గుణవంతుఁ * గనుట మేలు
గుంపుగుంపులు చుక్కలు * గూడియున్న
నొక్కచంద్రుఁడె కద యిరుల్ * చక్కడంచు. 10

క. కృప నై దేసులు లాలిం
చి పదేసులు శిక్షఁ జదువు * చెప్పి సుతుని దం
డ్రి పదారవయేఁ డేతే
నపు డెద మిత్రుంమువోలె * నరయఁగ వలయున్. 11

ఆ. నెత్తిఁ బెట్టుకొన్న * నెఱియు దోషంబులు
మొత్తుచున్న సుగణ*ములు చెలంగుఁ
గనుక సుతుల శిష్యు*లను బ్రీతి లాలింప
వలదు శిక్షచేయ*వలయుఁ జనులు. 12

క. పూచినగందపుమ్రాఁకొకఁ
డేచి వనం బెల్లఁ దావి * నెసఁగించుగతిన్
ధీచతురుఁడు సుతుఁ డొక్కఁడు
లేచి కులం బెల్ల నుద్ధ*రించు ధరిత్రిన్. 13

ఆ. తోఁటలోన నిప్పు*తోనున్నయొకవృక్ష
మెట్లు వనము నెల్ల * నెఱియఁ జేయు
మూర్ఖుఁ డైనకొడుకు * పుట్టినయే నల్ల
వంశ మెల్లఁ జెఱచు * వాస్తవంబు. 14

తే. మేటిపుట్టంబులను గట్టి * మెఱయుశోల్వఁ
జుట్టి డంబుగఁ గూర్చున్న*యట్టిమూర్ఖుఁ
డెడఁగ నోరెత్తకుండిన*యింతసేపె
కాదె పో ప్రకాశించుట * ఘనులచెంత. 15

తే. విషమునం దున్నయమృతంబు, * వెస నమేధ్య
మందు నున్నపసిఁడి, నీచు*నందు నున్న
యట్టిసద్విద్య, దుష్కుల*మందుఁ బుట్టి
యున్నస్త్రీరత్నమును గొన * నొప్పు జగతి. 16

క. పరిమోత్సవదుఃఖపరం
పరిలన్, గఱవులను, శత్రు*బాధల, రాణ్మం
దిరముల, శ్మశానగతులన్
బరఁగన్ విడ కెవ్వఁ డుండు * బంధువు వాఁడే. 17

ఆ. అవల దూఱి కార్య * హానిఁ గావించుచు
నెదుటఁ బ్రియము లాడి * కదియుమిత్రు
నొప్ప మీఱునాప * యోముఖవిషకుంభ
మట్లు విడువ వలయు * నాత్మ నరసి. 18

తే. మొదల నొకమాఱు ద్వేషించి * పోవుమిత్రు
మరలఁ గలియంగ నెవ్వాఁడు * మదిఁ దలంచు
నతఁడు మృత్యుముఖగ్రస్తుఁ * డగును గాఱు
కొండఁ బసునశ్వతరివోలె * నేపు దక్క. 19

తే. బంటుఁ బరదేశ మంపునో, * బందుగు వెతఁ
గ్రమ్మునో, మిత్రు నాపద * లంటునో ని
జాంగనామణి నైశ్వర్య * మంతనో యి
నట్టివోఁ జిత్తవృత్తుల * నరయువలయు. 20

క. తనయుపకారము నాశిం
చిన శాత్రవుచేత శత్రుఁ * జీలింప నగున్
దన చేతిముంటఁ గాలం
గనఁబడు ములుఁ దీయునట్టి * క్రియమును దలిర్పన్. 21

క. ఒకనికి నొక్కఁడు మిత్రుం
డొకనికి నొక్కండు శత్రు * వూరక యొకనాఁ
టికిఁ గలుగఁబోరు కారణ
మొకఁ డుండుం దాని కనుచు * నూహింప నగున్. 22

ఆ. ఖలుఁడు ప్రియము లాడి * తలముట్టి చెప్పిన
నమ్మి పనులు చేయ * నాశ మగును
వాసినాల్కకొనను * బూనుఁ దియ్యనితేనెఁ
గడుపునిండ విషము * గలిగియుండు. 23

తే. ఖలుఁడు పాము క్రూరముల్; * గాని పాము
కన్నఁ గ్రూరతరుం డగు * ఖలుఁడు; మంత్రి
ములను మందులఁ బాము * గెలువ వచ్చు
గెలువ రా దెంతవం గాని * ఖలుని జగతి. 24

క. పరదారధనాసక్తియుఁ,
బరాపవాదము, గురునెడఁ * బరిహాసంబుల్
బరనిందయుఁ, బరభృతియుం
బరివర్జింపంగవలయుఁ * బండితుఁ డెప్పుడున్. 25

క. ధనధాన్యంబులు గొనున
ప్పుడుఁ, జదివెడునప్పుడు, నిత్య * భోజనమప్పుడున్,
ఘనరాజకీయకార్యము
చనునప్పుడు, సిగ్గు విడుచు * జనుఁడు సుఖించున్. 26

క. ధనవంతుఁడు, శ్రోత్రియుఁడును
మనుజేంద్రుఁడు, జీవనదియు, * మంచి దగు వైద్యుం
డును లేని చోటఁ గాపుర
మొనరింపఁగ రాదు జనున * కున్నతి యున్నన్. 27

క. కన నేదేశమునఁ బ్రియం
బును, సన్మానంబు, బంధు * వులు, దగువిద్యా
ధనసంపాదన లేకుం
డునో, తద్దేశంబు విడఁ జ * ను సన్మనుజునకున్. 28

క. జనుఁ డన్యుఁ డొకఁడు విన్నన్
దనకార్యము చెడును సిద్ధి * దనరదు గానన్
మనమునఁ జేయందలఁచిన
పని యొన్నఁడు మున్న బయటఁ * బడనీఁ జనునే. 29

తే. జనులకును జింత జ్వరము; వ * స్త్రముల కెండ
జ్వరము; జలజాక్షులకు సహా * భాగ్యగరిమ
జ్వరము; గోడిగ సంటుట * తురగములకు
జ్వర; మటంచును దెలియంగ * వలయు ధరణి. 30

తే. వశము గానట్టికొడుకును * వశము గాని
భార్యయును మాట విన కెగ్గు * పలుకు భృత్యుఁ
డెవ్వనికి లేక నెమ్మిమై * నెసఁగు నాతఁ
డవని నుండియు స్వర్గసౌ * ఖ్యంబు లందు. 31

తే. దుష్టురాలైన భార్యయు, * దుష్టమిత్రుఁ,
డుమాటకెదిరించు బంటు, పా * మున్నయింటి
లోనివాసము తలపోయ * మానవుల క
కాలమృత్యువయే నిజ * మేల దాప. 32

ఆ. తల్లి లేనివాఁడు * తనయాలిచేఁ దిట్లఁ
బడుచు నింటిలోన * మిడుకుకంటె
వెడిగ నడవి కేగి * వసియించుటయె మేలు
వాని కదియు నది స * మాన మగుట. 33

క. అప్పిడినతండ్రి, చేఁకటి
తప్పాచరుమతల్లి, పరులఁ * దప్పుచు సొగసుం
గుప్పుతరుణియుఁ, గొలం
దప్పినతనయుండు వీరు * దాయలు తలఁపన్. 34

క. ఏపగుస్వరమే కోయిల
రూపము, పతిభక్తియే సు * రూపము సతికిన్,
రూపరహితునకుఁ జదువే
రూపము, శాంతమె తపస్వి * రూపము తలఁపన్. 35

ఆ. చదువు లేనివాని * బ్రదుకు శూన్యము; బంధు
జనులు లేనిదెసల * నునికి శూన్య;
మాత్మభవులు లేని * యట్టియిల్ శూన్యము;
లేమి సర్వశూన్య * మీమహిఁ గను. 36

క. తనచేయుకర్మదోషం
బున లేమియు, వంశదోష * మునఁ గృపణతయున్,
జననీదోషమున మదం
బును, బితృదోషమున మౌర్ఖ్య * మును లభియించున్. 37

క. అతిదర్పంబున రావణుఁ
డతిగర్వంబున సుయోధ * నాదులు హతులై
రతిదానంబున బలియు ని
కృతుఁ "డతి సర్వత్ర వర్జ * యే" త్తన వినమే. 38

తే. కోకఁ గట్టనికై సేత, * కాక పేరు
నాజ్య మిడనట్టిభోజన, * మంద మైన
వీక్షణము లేని పూఁబోడి, * విద్య రాని
మానవుండు వృథా వృథ * మహితలమున. 39

తే. తినఁగ బహుపదార్థము లుండఁ * దినెడుశక్తి,
కెలనఁ గులసతి యుండ భో * గించు శక్తి,
యింట ధన ముండఁ దెగి దాన * మిచ్చుశక్తి
యలఁతియలఁతితపంబున * నబ్బు నవియె. 40

క. పుత్రులకొఱకుఁ గళత్రముఁ,
బుత్రులఁ బిండప్రదాన * మును విమకొఱకున్,
మిత్రుల హితోక్తికొఱ, కీ
ధాత్రి సమస్తంబుకొఱకు * ధర్మముఁ బడయు నౌ. 41

క. ప్రతిసగమున మాణిక్యము,
పృతిగజమున మౌక్తికంబు, * ప్రతివనమున స
న్నుతి కెక్కుచందనం బెటు
లతుకవో, సజ్జనులు నట్లు * లరిది జగమునన్. 42

ఆ. సత్కులీనుతోడ * సంపర్కసరణియుఁ
బండితాళితోడఁ * బరమమైత్రి
జ్ఞాతిజనులతోడ * సమ్మేళనంబును
జేయుమందువాఁడు * చెడఁడు నిజము. 43

తే. ధరఁ బరాధీనవృత్తియుఁ, * బెరిమ నాద
రించునాశ్రియ మది లేని * రిత్తచో ని
వాసమును, ధనహీనమౌ * వర్తకంబు
కష్టతరములు; మఱి లేమి * కష్టతమము. 44

క. ఖలునకు నోరిమియుం, దె
క్కలికానికి ధర్మగుణము, * గణికాంగనకుఁ
జెలిమియుఁ, గామినికిన్ ని
చ్చలమగుసత్యంబు లేదు * జగతీస్థలిలోన్. 45

క. చారునకు దురభిమానము,
జారిణికి సతీత్వ, మధిక * సాహసున కెదన్
భీరుత, కోపికి సుఖముఁన్,
గూరునకుఁ సాధుమైత్రి * కొనసాగ విలన్. 46

తే. బలము దుర్బలులకు రాజు, * బాలురకును
బలము రోదన, మెన్న మూ * ర్ఖులకు మౌన
ముద్రియే బల, మనృతంబు * ముచ్చులకును
బల మటంచును దెలియంగఁ * బలికె మనువు. 47

తే. ధర్మముగా నగుకార్యముల్ * దోసిపుచ్చి
యధర్మవంబులు చేయ నే * రనుమతింతు
రట్టివానికి నవియును * నవియుఁ దుదకుఁ
జెడును గావున ధర్మములే * చేయు టొప్పు. 48

తే. ఒకటి సింగమువలనఁ, బే * రొకటి కొంగ
వలనఁ, మఱియాఱు శునకంబు * వలనఁ, గర్ద
భమువలన మూఁడు, కాకంబు * వలనఁ గోడి
వలన నాల్గు నాల్గభ్యసిం * పంగవలయు. 49

క. జనుఁ డల్పతికార్యమైనను
ఘనకార్యంబైనఁ జేయఁ * గడఁగిన దానిం
గొనకొట్టఁ జేసి ఫలమును
గనుఁ దగు సింహంబునట్లు * కడఁక దలిర్పన్. 50

తే. ఇంద్రియంబులఁ గట్టి ని * స్తంభ్రి డగుచుఁ
గడఁక బకమట్లు నిధ్యాన * కలనఁ దనరి
కాలదేశాగతంబు లై * గ్రాలునట్టి
కార్యముల నెల్ల సాధింపఁ * గలుగు నరుఁడు. 51

క. కనభుక్తియు, సుఖనిద్రయు,
నొడయునికడ మేటిభక్తి * యును, శౌర్యంబున్
నడి మేలుకొనుట, స్వల్పపు
బిడఁ దుష్టియు శునకమునట్ల * లెఱుఁగగవలయున్. 52

తే. అలయు కెప్పను భార మొ * త్తైనఁ గొనుట
చలికి వెట్టను నెప్పను * సైఁచియుంట
యుక్కి కెప్పను సంతోష * మొందుచుంట
గర్దభమునొద్ద నేర్పను * మూఁడు గుణము. 53

ఆ. ఉరునికంటెఁ బడుక * తరుణి నంటుటయును,
నడిగి నడచుటయును, * బహుపదార్థ
సంగ్రహంబు సేత, * జాగరూకతయును
వాయసంబువలన * వలయు నేర్వ. 54

ఆ. కలనఁ బట్టువలయు, * గలిసి బంధులతోడఁ
మెసఁగుటయును, వేగి * మేలుకొనుట,
యాత్రిపడెనుపడఁతి * నరసి ప్రోచుటయును
గోడివలన నేర్చు * కొనఁగవలయు. 55

తే. బహుసమర్థునకుం గార్య * భార మేది
దొడ్డయుద్యోగికిం బోవ * దూర మెద్ది
ప్రియము పలికెడువానికి * ప్రియుఁ డెవండు
తెలియ విద్వాంసునకుఁ బర * దేశ మెద్ది. 56

తే. ఆపదలదారి యగు నింద్రి * యముల నిచ్చఁ
బొదలనిచ్చుట లెపుడు సం * పదలదారి
యగును దన్నిగ్రహము గాన * జగతి నరుఁడు
తెలియుఁ బరికించి యేదారి * వలయు నరుగ. 57

తే. విద్యఁబోలినచుట్టంబు * పృథివి లేదు
వ్యాధిఁ బోలినశత్రువు * వసుధ లేదు
సంతతిఁ బోలుస్నేహంబు * జగతి లేదు
దైవమును బోలినబలంబు * ధరణి లేదు. 58

క. ఆవరణము సందియము ధర,
కావరణము ప్రహరిగోడ * మూలయమునకున్,
ఆవరణ మిఱుకు ప్రోలికి,
నావరణము సచ్చరిత్రి * మతివకు నరయన్ 59

ఆ. తిండి రెండుతెట్లు, * ధీవిశేషము నాల్గు
రెట్లు, తెగువ యారు * రెట్లు, కోర్కె
యును నెనిమిదిరెట్లు * గనఁ బురుషులకన్న
స్త్రీల కెక్కు వనుచుఁ * దెలియవలయు. 60

తే. ఎడఁద సంతుష్టి లేనిమ * హీసురుండు
తుష్టి గలమహీశ్వరునట్లు * తొడరి చెడును
సిగ్గు గలిగినవెలయాలు * సిగ్గు లేని
కులసతినిబోలి చెడు నని * తెలియవలయు. 61

తే. అధమవంశజుఁ డై ప్రభు * వైనవాఁడు
నజ్ఞునకుఁ బుత్రిఁ డై విజ్ఞుఁ * డైనవాఁడు
నాదిఁ బేద యై ధనవంతుఁ * డైనవాఁడు
తృణముగా నెంచు జగమెల్లఁ * దెగువమీఱి

క. కులహీనుఁ డైన మిక్కిలి
ఖలుఁ డైనఁ ధనము గలుగఁ * గనుపూజ్యుఁ డగున్
గులముం గలిగినగుణవ
త్సలుఁ డైనఁ ధనములేమి * జనదూరుఁ డగున్. 63

క. గాలికి వృక్షము భయపడుఁ,
బ్రాలేయమునకును దమ్మి * భయపడు, ఘనదం
భోళికిఁ గుధరము భయపడుఁ,
గూళకు జగమెల్ల వడకు * కొనుచు భయపడున్. 64

క. తెలియక మూర్ఖునిఁ దనకుం
గలకార్యమునందు నిలిపి * కనుమూచినభూ
తలపతి కయశం బగు మి
క్కిలి సొమ్ము బొవు నరక * కల్బిషము నగున్. 65

క. తెలిసినవానిని దనకుం
గలకార్యమునందు నిలుపఁ * గలిగినయే భూ
తలపతికి యశము గలుగును
బలుధన మొనగూడు స్వర్గ * వాసము నబ్బున్. 66

తే. పశువుఁబోలెఁ బ్రవర్తించి * పిశునవృత్తి
నుండుమూర్ఖజనంబుల * నిందువలనఁ
గప్పఁబడిపోవు సద్గుణ * గణములెల్లఁ
గాఱుకొనుమబ్బువలన భా * స్కరుఁడుఁబోలె 67

క. ఎవ్వని కగు నొరు మతికిన
జవ్వని యాభార్య, యేటి * నడిసను బొలముం,
ద్రివ్విఁడియుము గలుగుఁ
డవ్వానికి మృత్యుతుల్య * మగుకష్ట మగున్. 63

తే. కోఁతి గెంబు బాకును * గొఁబుగాను
బాయి పాథోధి నీఁది పా * రంబు నొందు
నని యసంబద్ధములు జనుఁ * డాడరాదు
దాఁ మిక్కిలి నవ్వుబా * టౌను దక్కుఁ 69

ఆ. ఎపుడు కఱవు లేదు * కృషకున; కెత్తిఁడే
డెగులు లేనివాని * కగును సుఖము;
మగనియందుఁ బ్రేమఁ * గలిగిననతి గల
వాని కిల్లు పండు * వౌ ననిశము. 70

తే. ముసలితనమున నేకార్య * మును నరయందు
జేయఁ జాలఁడు గావునఁ * జిన్నతనము
నందు విద్య గ్రహించి తా * నవల ధనము
వడసి సత్కార్యములు సేయ * వలయు సుమ్ము. 71

తే. ఏటియొడ్డున మొలచిన * వృక్ష, మితర
హస్తగత మైనసొమ్ము, లో * లాక్షివశము
పడినకార్యము వ్యర్థ మై * చెడును గాన
దీని నెఱింగి నరుండు వ * ర్తింపవలయు. 72

ఆ. కఱవుగొట్టుదేశ * మరిగి ధనంబును,
వెడఁగుకొడుకుఁ బడసి * పితృవిధులును,
జెడిపె నాలు నొంది * వెడఁదసుఖంబును
బొందలేడు నరుఁడు * భూతలమున. 73

తే. నూతినీళ్లు, వటచ్ఛాయ, * నూత్నయౌవ
నాంగనయు, నిటుకగృహము * నవనిలోన
శీతకాలములందునఁ * జేయు నుష్ణ
ముష్ణకాలములన్ శీత * మొసఁగుచుండు. 74

క. తెలియం జదువనివిద్యయు,
నలఁగ కజీర్ణమున భోజ * నంబును, లేమిన్
గలవారిగోష్ఠి, వృద్ధున
కలరెడుతరుణియు విషంబు * గద తలపోయన్. 75

తే. అర్థ మార్జించుటే దుఃఖ; * మార్జితార్థ
మరసి రక్షించు టొకదుఃఖ; * మంతమీఁద
నాయమందును వ్యయమందు * నధికదుఃఖ;
మకట! దుఃఖాకరం బగు * నర్థ మవని 76

తే. తల్లి సత్యము, జ్ఞానము * తండ్రి, ధర్మ
మనుఁగుఁదమ్ముఁడు, దయ మిత్రి, * మరియు శాంతి
కాంత, పుత్రుఁ డోరిమి * గాఁగ నుత్త
మునకు నార్వురుచుట్టముల్ * దనరుచుండ్రి. 77

క. ప్రాణంబు గోలుపోయియు
మానము రక్షింపవలయు * మనుజున కిల నా
ప్రాణం బొకింతలోనిది
మానం బాచంద్రతార * మండన మరయన్. 78

తే. తను వనిత్యంబు, విభవంబు * తరలు నదియు,
నిత్యమును సన్నిహిత మయి * నెత్తిమీఁద
మృత్యు వాఁచుచునుండు; న * ట్లెంచి నరుఁడు
ధర్మసంగ్రహ మొనరింపఁ * దగు ధరిత్రి. 79

ఆ. అరయ మేడిపూవు * లైనఁ, దెల్లనికాకి
యైన, నీట మీను * నడుగు లైనఁ
గానవచ్చుఁ గాని * కలికిలోపలిగుట్టు
కానరాద యెట్టి * ఘనుని కైన. 80

తే. ధనమునకు బందుగులు గురు * జనులు లేరు;
కామమునకు భయము సిగ్గుఁ * గానరావు;
విద్యకును సుఖమును నిద్ర * వెలయఁబోవు;
క్షుధకు రుచియును బక్వంబు * గుదురఁబోవు. 81

తే. ఆయువును, విత్తమును, గృహ * మందుఁ దగవు,
మంత్ర, మౌషధమును, సంగ * మంబు, మఱియు
దానమానావమానముల్ * దాచవలయుఁ
బ్రాజ్ఞుఁ డీతొమ్మిదింటిని * భద్రముగను. 82

తే. ఉత్తమము స్వార్జితం బగు * విత్త మరయ;
మధ్యమమ్ము పితార్జిత * మయినవిత్త;
మధమ మనుజార్జితం బగు * నట్టివిత్త
మానుదానివిత్త మ్మధ * మాధమంబు. 83

క. ధర నాత్మబుద్ధి సుఖ మిడుఁ
గురుబుద్ధి మఱింత సుఖము * గూర్చుఁ దెలియఁగా
బరబుద్ధి చెఱుఁ గొనర్చును;
హరిణేక్షణబుద్ధి ప్రళయ * మై హాని యగుఁగా. 84

తే. కనినయంతన చిత్తమై * కల్గు మొదవు;
ముట్టినంత ధనక్షయ * మట్టె వచ్చుఁ;
గూడినంతఁ గిల్బిషము చే * కూరు; వార
రమణు లారయఁ బ్రత్యక్ష * రాక్షసు లిల. 85

క. వరమతి, ధైర్యము, సాహస,
మురుశక్తి, పరాక్రమంబు, * నుత్సాహ మ్మె
నరునందుఁ బరఁగుచుండునొ
పరమేశుం డతనియందె * పరఁగుచు నుండుఁగా 86

తే. ఱాతిపై నున్నగంధంబు * ఱాసికొన్నఁ,
బిల్లి మెంగిలి తిన్నను, * నీళ్లలోన
నున్నప్రతిబింబమును జూచు * కొన్న, నింద్రు
నంతవానికి నైశ్వర్య * మది తొలంగు. 87

తే. పరుల కనుకూల, పరిహాస * భాషిణియును,
జగడగొండియు, దొంగయు, * మగనికన్న
మున్న తినునది, పొరుగిళ్లు * వోవునదియు
మగువ విడఁదగు దశపుత్ర * మాత యైన. 88

తే. పిల్లవాండ్రును, నాండ్రును, * బృధ్వనిపతులు,
నతిథులును, నల్లురును, దమ * కవియు నివియు
తెమ్ము తెమ్మండ్రు గాని గృ * హమ్ముఁ దీర్పు
నతనికడ విత్త ముండుట * నరయ రకట. 89

క. ఆడెమునప్పుడు, గీతము
వాడెమునప్పుడును, గలన, * వ్యవహారమునన్
గూడు మెసంగెమునప్పుడు
వీడం దగు సిగ్గు హృదయ * వీథిన్ జనముల్. 90

క. కులగోత్రంబులు గలిగిన,
బలవంతుం డైన, రూప * వంతుం డైనన్,
సలలితవిద్యాగంధము
గలుగనిమానవుఁడు కింశు * కముపలె విత యగా. 91

తే. నదులు తమనీరు త్రాగవు; * నగము లెల్లఁ
దమఫలంబులు తినవు; మే * ఘములు తమజ
లములఁ బెఱిఁగిన సస్యముల్ * నమల వవని;
సుజనులవిభూతు లొరులకై సువ్వొ తెలియ. 92

క. నాయకుఁడు లేనికార్యము,
నాయకు లై శిశువు జనుఁడు * నారియుఁ గలుగన్
బాయనికార్యము మఱి బహు
నాయక మగుకార్యమును వి * నాశ మగు నిలన్. 93

తే. విద్య యభ్యాసమునుబట్టి * వెలయుచుండు;
బుద్ధి కర్మానుసారి యై * పొసఁగియుండు;
లక్ష్మి యుద్యోగమునుబట్టి * లలి వెలుంగు;
ఫలము భాగ్యానుసారి యై * ప్రతిభఁ గాంచు. 94

తే. ఋణము చేసినతండ్రియు, * గుణము లేక
వ్యభిచరించినతల్లియు, * సభల మెచ్చ
నగుచదువు లేక కడుమూర్ఖుఁ * డైనసుతుఁడు,
రూపవతి యైనయాలు శ * త్రువులు దలఁప. 95

తే. కన్నవాఁడు, భయమునుండి * కాచినట్టి
వాఁడు, నన్నము పెట్టిన * వాఁడు, వడుగుఁ
జేసినట్టిఁడు, విద్యను * జెప్పినతఁడు
నరున కేవురుతండ్రులు * ధరణియందు. 96

క. ధరణిఁ గలయెల్లగ్రంథము
లరయంగఁ బరోపకార * మది పుణ్యముగం
పీరబడన మది పాపము
గ రహిం దెలియంగ నయ్యె * ఘనులకు నెపుడున్. 97

తే. చెడుగు పెండ్లాము, నమ్మించి * చెఱచునట్టి
మిత్రుఁడును, సహంకారస * మ్మేళనమున
నెసఁగుభృత్యుఁడు, పా మున్న * యింటిలోని
వాసమును, మృత్యుతుల్యముల్ * పరిగణింప. 98

క. ఏదేశంబునఁ దనకున్
మోదము, గౌరవము, చుట్ట * ములు, ప్రీతియు వి
ద్యాధనము లుండవో, నరుఁ
డాదేశము వీడి పోవ * నగు నంతటితోన్. 99

క. తనగృహమునందు మూర్ఖుఁడు,
తనగ్రామమునందుఁ బ్రభువు, * తనదేశమునం
దున రాజు పొదలుచుందురు;
గనుఁగొన విద్వాంసుఁ డెల్ల * కడలం బొదలున్. 100

క. మలినముఁ గట్టినవానిన్,
బలుదోమనివానిఁ, గఱకు * బలుకులవానిన్,
బలుతిండిపోతు, సంధ్యలఁ
జెలువుగ నిదురించువాని * సిరి విడిచి చనున్. 101

తే. కత్తెఱను బోలు హృదయంబు * గలిగి, మంచి
గంధమును బోలఁ జల్లన * గలుగ మాట
లాడుచును నతివినయంబు * నభినయించు
నతని ధూర్తునిగా నగ * యంగవలయు. 102

తే. భవ్యగుణములు గలభార్య, * బాలభాషి
తములు, రాజసన్మానము, * తగిన రీతి
నాదరించి పెట్టినభోజ * నాదికంబు
నమృతతుల్యము లని తెలి * యంగఁ దగును. 103

క. ఉపకారము చేసినయే
నపకారం బగును నీచు * లం, దెపుడు సరీ
సృపములకుఁ బాలు వోసిన
విపరీతము గాఁగ ఘోర * విష మగుఁ గాదే. 104

తే. భూప్రదక్షిణ మొనరింపఁ * బొసఁగుఫలము,
కాశియాత్ర వోనర్పంగఁ * గలుగుఫలము,
సేతువునఁ దాన మాడినఁ * జెందుఫలము
మాతృవందన మొనరించు * మాత్రఁ గలుగు. 105

క. కరుణయు, సిగ్గును, భయమును,
వరలోకజ్ఞతయు, ధర్మ * వర్తన మివి యే
నరునకు లేకుండునొ, వాఁ
డరయఁగ మైత్రికి ననర్హుఁ * డని తెలియఁ దగున్. 106

తే. బాలకులతోడి మైత్రియు, * స్త్రీలతో వి
వాదమును, దుష్టసేవయు, * వట్టినవ్వు,
సంస్కృతము గానివాణి, రా * సభగమనము
జనులకున్ లాఘవముఁ గూర్చు * జగతియందు. 107

క. కవియే కవితాశ్రమ యి
ట్లవు నని తెలియంగఁ గలుగు * నన్యున కవునే?
భువి గొడ్రాల్ ఘన మైనప్రి
సవవేదన తెలియఁ గలదె * స్వాంతమునందు౯? 108

తే. తల్లి తిట్టును, దండ్రియు * నొల్లకుండు,
భార్య చూడదు, భృత్యుఁడు, * పలుకఁ, డాలుఁ
దలఁప, దనుఁగులు సరిరారు * ధనము లేని
వానిఁ, గాన ధనముఁ గూర్ప * వలయు జనుఁడు. 109

తే. పాలు గోమూత్రలేశము * పడినఁ జెడును,
జెడదు తక్ర మయ్యది చాల * పడినఁ గాని,
శుచికిఁ బాపలేశమె కీడు * చులకఁ జేయుఁ
బాపికిం బాపశత మైన * భయము లేదు. 110

క. మున్నీరు ద్రచ్చునప్పుడు
వెన్నుని లక్ష్మియును, శివుని * విషముం బొందె౯;
ఎన్నఁగ నదృష్ట మొక్కఁడె
మున్నం, బౌరుషము విద్య * యును బని యగునే? 111

తే. ఆశ వైతరణీనది * యట్టి దగును,
గోప మంతకుఁ డట్టిదై * కుతిలఁ గుడుపుఁ,
గామధేనువ యై విద్య * కాంక్షఁజేయు,
సంతసము నందనం బయి * సౌఖ్య మిచ్చు. 112

క. అస్థిరము బ్రదుకు, యౌవన;
మస్థిరములు ధనము గోలె * నన్నియు నెన్న౯
సుస్థిరము ధర్మమార్గము,
సుస్థిరము యశం బటంచుఁ * జూడఁగవలయు౯. 113

క. చితియుం జింతయు రెండే
క్షితిఁ గల, వట ఘనము చింత * చితికన్నఁ గదా;
చితి మృతునిఁ గాల్చిపుచ్చును,
బ్రతికినజనుఁ గాల్చుఁ జింత * పరికింపంగన్. 114

తే. వైరినిన్, వైరిమిత్రుని, * వానిమిత్రు,
ధర్మహీనునిఁ, దస్కరు, * దాసజనుని,
వ్యభిచరించెడువానిని, బరవనితను,
నాశ్రయింపఁగ రా దెట్టి * యవసరమున. 115

తే. ప్రియము, సత్యముఁ జెప్పవ * లయును, సత్య
మనుచు నప్రియమును జెప్ప * నయితి గాదు,
ప్రియ మనుచు నన్ృతము నాడ * నయితి గాద;
యిది సనాతనధర్మ మం * చెఱుఁగ వలయు. 116

ఆ. శ్రద్ధ గలిగి విద్య * సంతరింపఁగ వచ్చు
హీనజాతు నొద్ద * నైనఁ గాని,
ధర్మ మెఱుఁగ వచ్చుఁ * గర్మచండాలుని
యొద్ద నైనఁ గాని * బుద్ధి మీఱ. 117

తే. ఘనవిషమునుండి యమృతంబుఁ * గొనఁగ వచ్చు,
బాలునుండియు సూక్తినిఁ * బడయవచ్చు,
పరులనుండియు సద్వృత్త * మరయవచ్చు,
నశుచినుండియు బంగరు * వండవచ్చు. 118

తే. పరవశం బగు నంతయు * నరయ దుఃఖ,
మాత్మ వశ మగు నంతయు * నరయ సుఖము,
తెలియ సుఖదుఃఖముల కిదే * లలితలక్ష
ణం బటంచును ధర్మశాస్త్రంబు లెలుఁగు. 119

ఆ. ఉచిత మెఱుఁగుటయును, * నొరుల కిచ్చుటయును,
మంచిమాట, ధైర్య * మెంచికొనుట
యభ్యసించి పొంద * నలవడ వీనాల్గు
కూడఁ బుట్టఁ దగిన * గుణము లెన్న. 120

క. జ్ఞానము గలవిప్రుండును,
మానము వీర్యమును గల్గు * మహిపతియు, ధన
స్థాన మగుబేరి, వృద్ధుం
డై నెఱఁ గనుకాఁపు పెద్ద * లనఁబడుదు రిలన్. 121

తే. నరులకున్ రూపమును ధన * మరయ విద్య
యసము సుఖమును భోగంబు * నొసఁగు విద్య
గురువుచుట్టంబు నై మేలు * గూర్చు విద్య
విద్య లేనట్టివాఁ డెన్న * వింతపశువు. 122

తే. శాంతి యుండిన మేనికిఁ * గవచ మేల?
క్రోధ ముండినఁ జెఱుపఁ శ * త్రువుల మేల?
జ్ఞాతి యుండినఁ గాల్పంగ * జ్వలన మేల?
మంచిమిత్రు ముండిన మఱి మందు లేల? 123

తే. పరమదుర్మతి గలిగినఁ * బాము లేల?
వినుత మగువిద్య గలిగిన * విత్త మేల?
పొసఁగ సిగ్గు గల్గిన మఱి * భూష లేల?
మంచికవిత గల్గినను సా * మ్రాజ్య మేల? 124

తే. పరిజనులయందు దయయును, * స్వజనమందుఁ
గనికరము, దుర్జనులయందుఁ * గపటవృత్తి,
సాధుజనులందుఁ బ్రీతియు, * శత్రులందుఁ
గాకయును, గల్గువాఁడె లో * కజ్ఞుఁ డరయ. 125

క. గురుజనులయందు క్షమయును,
ధరణీశులయందు నయము, * తరుణులయందున్
వరమతియుఁ, గవులయందున్
బరమార్జవ, మున్నవాఁడె * పండితుఁ డెన్నన్. 126

తే. బుద్ధిజాడ్యము పోఁగొట్టుఁ, * బొసఁగఁ జేయు
గౌరవము, పాప ముడిగించు, * భూరికీర్తి
గలుగఁ జేయును, సత్యంబు * వలుకఁ జేయు
సజ్జనులసహవాసము * జగతియందు. 127

ఆ. దుష్టమంత్రివలన * దొరయును, సంగము
వలన యతియు, ఖలుల * వలన మతియు,
లాలనములవలన * బాలురును, గుపుత్రు
వలనఁ గులము చెడుట * గలుగు నిజము. 128

క. సప్తవ్యసనములందున్
బ్రాప్తించిన నొక్కఁ డేని * బండితుఁ డైనం
దృప్తుఁ డయి చెడును వానికి
వ్యాప్తిం బడు నెల్లశ్రమలు * పరముం దప్పున్. 129

క. ధనమునకు దానభోగము
లును నాశము నాఁగ మూఁటి * లోనఁ దృతీయం
బొనరు నొరుల కీయక తా
నును దినకున్నట్టిచోఁ గ * నుంగొన జగతిన్. 130

ఆ. వాఁడె చూడఁదగిన * వాఁడు, గులీనుండు
వాఁడె, పండితుండు * వాఁడె, వక్త
వాఁడె, గుణ మెఱుంగు * వాఁడు వేనికి ధన
మగునొ; గుణము లర్థ * మందె యుండు. 131

క. చదు వనేమునలంకారం
బది దుష్టున కొనరియున్న * నాతనిపొందున్
వదలం దగుః మణి శిరంబునం
గదిరినసర్పంబు భీతి * కరి మగుం గాదే? 132

తే. సజ్జనునియందుం గలిగిన * సద్గుణములు
దుర్గుణంబులుగాం జూచు * దుర్జనుండుః
విరియం బూచినసంపంగి * విరులసొంపు
మధులిహంబులకంటికి * మంట గాదె. 133

తే. సిగ్గు గలవాని జడుం డని, * స్థిరుని శక్తి
లేనివాం డని, శుచి యగు * వానిం గపటి
యని, వ్రతపరుని దాంభికుం * డని, సువక్త
వదరుంబోం తని, నిందింతు * రధమజనులు. 134

తే. సత్య మాడుటకన్నను * సత్తపంబు,
కొండెములు సెప్పుకన్నను * ఘోరదుష్కృ
తంబు, సద్విద్యకన్నను * ధనచయంబు,
నయశమునకన్న మృత్యువు * నరయ లేవు. 135

క. కలువలం జలువలఁజేయును,
జలజములన్ దినకరుండు * సౌరంద నొగిన్
జలువుదురు, ఘనుండు జల మిడుం
దలంప సుజను లొరులహితముం * దగం గూర్తు రెదన్. 136

తే. గజములు తురంగమంబులు * కట్లం బడుట
సూర్యచంద్రులు గ్రహపీడ * నుబ్బుచుంట
బండితులు లేమిచేం గడు * బాధపడుట
గనిన విధి బలవత్తర * మనుచుం దోంచు. 137

తే. కులము, శీలము, విద్యయు, * లలితరూప,
మధికయత్నకృతం బగు * నట్టిసేవ,
ఫల మొసంగ, వదృష్టంబు * గలుగుసమయ
మలరి ఫలియించు,వృక్షము * లట్టు లవియు. 138

తే. కుజనసంగతి విడువుము * సుజనసమితి
భక్తి భజయింపు మెప్పుడు * పాప ముడఁగ
సత్క్రియలు చేయుచుండుము * జనుఁడ నీవు
నెమ్మదిఁ దలంపు దేహ మ * నిత్య మనుచు. 139

క. మందులు మాఁకులు మెసవిన,
నెం దేవియుఁ జన్న, నితరు * లెఱుఁగనినిలయం
బం దున్న, వేల్పు లడ్డిన,
సందేహము లేదు చావు * జనులకు వచ్చున్. 140

తే. గోడి దొఱఁగించు, సత్యంబుఁ * బాడిఁ జెఱుచు,
దుష్టబుద్ధులఁ దగిలించు, * దోసఁగు వెంచు,
లాఘవముఁ గూర్చు, స్థిరత దొ * లంగఁ జేయు
నేమి చెప్పుదు? ధనలోభ * మెంతచెడ్డ. 141

క. వెనుకటిమే ల్మఱచుట, యో
లిసి దొరకినదానఁ దృప్తి * లేకుండుటయున్,
మనమున నవమతిఁ గొని కనుఁ
గొనుటయు నివి దుష్టజనుల * గుణములు తలఁపన్. 142

తే. కుశలవార్తల నొండొరుల్ * గోరి యడుగు
చుందురి లోకులు కూడిరే * నొక్కచోట
మాయురే! నాఁడునాఁట నీ * యాయు వేగు
చుండ, నిఁక నెట్టికుశల మొ * కొ్కో తలంప! 143

16. పున్నాబాయి—వీరరసప్రధానమైన నవల. రాజకుమారునిఁ గాపాడుటకు తనకుమారుని శత్రునికత్తికెరచేసిన యొక రాజపుత్రసాధ్వీమణిచరిత్ర. ఇందలి రాజనీతి, సూక్ష్మచారులచతురోపాయములును జదివి తీరవలెను. సత్యవోలు అప్పారావుగారిచే రచింపఁబడినది. 0-8-0

17. హేలావతి—చరిత్రాత్మకమైననవల. ఒకమాలస్త్రీ హుమాయూను చక్రవర్తియొక్క మంత్రికుమారుని వరించి పెండ్లియాడినకథ. తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారిచే రచింపఁబడినది. 0 4 0

18. ప్రభావతి—ప్రభావతీప్రద్యుమ్నమునకు సరియైనవచనము. పింగళి సూరనార్యుఁడే దీనిని వచనమున వ్రాసినట్లుండును. 0-4-0

19. మీరాబాయి—భక్తిరసప్రధానమైన పద్యకావ్యము. తనపతిచే నిందమోపబడి ప్రాణముల ద్యజించిన శ్రీకృష్ణభక్తురాలిచరిత్రము. ఇందలి పద్యములు ముక్కుతిమ్మనార్యునిపద్యములవలె ముద్దులొలుకుచుండును. 0-4-0

20. కురుపాండవదాయభాగవిమర్శనము—ఇది శ్రీకాశీభట్ల బ్రహ్మయ్యగారి కురుపాండవదాయభాగనిర్ణయముపై వ్రాయఁబడిన విమర్శనము. కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిచే రచింపఁబడినది. 0 1 6

21. బ్రహ్మమతము—ఇందు దేవుఁడు, మానవుఁడు, ప్రకృతి, ఉపాసన, పాపము—మోక్షము, అవతారములు—మధ్యవర్తులు, ప్రమాణగ్రంథములున్నగు విషయములు యుక్తియుక్తముగ జర్చింపబడినవి. పాలపర్తి నరసింహముగారిచే రచింపఁబడినది. 0-6-0

22. ఆర్యసూక్తిముక్తావళి (ప్రథమభాగము)— ఇందు భారతమునందలి నీతులు, రాజధర్మములు తెలుఁగుపద్యములు ఏర్చి కూర్పఁబడినవి. 0-4-0

23. కర్ణభారము—ఇది కాళిదాసునకుఁ బ్రాచీనుఁడగు భాసమహాకవిచే రచింపఁబడిన నాటకమునకుఁ దెనుఁగు. మానవల్లి రామకృష్ణకవి ఎమ్. ఏ గారిచే ననువదింపబడినది. 0-2-0

24. నీతిబోధ—ఇది యొకశతకము. ఇందలిపద్యము లెట్టిమూఢులకైన నిర్మలజ్ఞానమును ప్రబోధించి నీతిమంతులుగ నొనరించును. 0-1-6

25. చాణక్యశతకము—సంస్కృతమున చాణక్యుఁడు మున్నగు నీతిశాస్త్రసంపన్నులు రచించినశ్లోకములకు సరియైన తెనుఁగు. 150 పద్యములు గలిగి చక్కనినీతులతో మనోహరమగు శైలితో నలరుచుండును. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిచే రచియింపఁబడినది. 0-2-0

26. భవిష్యత్ప్రహసనము — నూతనముగ గృహస్థాశ్రమమునఁ బ్రవేశింపఁ బోవు మానవులమనోవికారము లెట్లుండునో యిందు చక్కఁగఁ బ్రదర్శింపఁబడినవి. అపూర్వవర్ణనలతో నలరియుండును.
అక్కిరాజు ఉమాకాంతము గారిచే రచియింపఁబడినది. 0 2.0

27. ఆర్యసూక్తిముక్తావళి — (ద్వితీయభాగము) భాస్కరరామాయణము, నిర్వచనోత్తరరామాయణము, వాశిష్ఠరామాయణములయందలి గ్రంథములలోని నీతులు ధర్మములు తెలుపుపద్యములు ఇందు ఏర్పఱుపఁబడినవి 0-2-0

28. బ్రాహ్మమతోద్దేశము — ఇందు మతము, మతసంస్కరణము, బ్రాహ్మమతము మున్నగువిషయములు యుక్తియుక్తముగ చర్చింపబడినవి.
వెలిదండ శ్రీనివాసరావు గారిచే రచియింపఁబడినది. 0-2-0

29. భక్తిసంజీవని — భక్తులపాలిటికల్పవృక్ష మగు భాగవతమునందలి వెల్లివిరిసియున్న భక్తిరసపూరితము లగుపద్యము లన్నియు సర్వమతసమ్మతం బగునటుల సంస్కరింపబడి భగవంతుడు, భాగవతులు, భగవన్నామసంకీర్తనము, భగవత్సేవ, భగవద్భక్తి, ఉద్బోధన, సంవాదము, స్తోత్రము, ప్రార్థన అను వేర్వేరుశీర్షికలక్రింద నిందుఁ గూర్పఁబడినవి. ఇందు సుమారు 350 పద్యరత్నములు గలవు. భక్తుల కియ్యది నిజముగ సంజీవనియే యని చెప్ప నొప్పును.
గాలము కృష్ణారావు గారిచే రచియింపఁబడినది. 0-6-0

30. గోపింటీచంద్రగుప్తము — అలెగ్జాండరుమనుమరాలిని చంద్రగుప్తుఁడు పెండ్లియాడినకథ. హిందూదేశము పాశ్చాత్యు లగు గ్రీకులపాలి పడకుండ నిలిపిన మాంగళసేనుని నిర్వక్రపరాక్రమము ఇం దెంతో కొనియాడినను తీరదు. 0-2-0

31 ధర్మప్రభావము — అధర్మము ధర్మముచేతనే గాని అధర్మముచేతఁ జక్కఁబడ నేర దను ధర్మమును సంస్థాపించు చక్కనిచిన్నినీతికథ. 0-2-0

32. దుర్గావతి — చరిత్రాత్మక మైననవల. మనోహరకథాకల్పనమును గలిగి చక్కని యితివృత్తముతో నలరారుచుండును.
గోటేటి జగన్నాథరావు గారిచే రచియింపఁబడినది. 0-6-0

33. బ్రాహ్మసమాజచరిత్ర (ప్రథమభాగము) — పండిత శివనాథశాస్త్రి ఎమ్. ఏ. గారిచే నింగ్లీషున వ్రాయఁబడినగ్రంథమునుండి యను వదింపఁబడినది. చక్కనిలలిత మగునుడులతో శైలితో నలరుచుండును. 0-5-0